REGD. NO. A. 40 — విడి ప్రతి 0-3-0 — శుక్రవారం 4-12-59

# జమీన్ రైతు

సంపుటి 31 ፧ సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ፧ సంచిక 49

## హైదరాబాద్ లేఖ

★ ★ ★ మా విలేకరి ★ ★ ★

### రాష్ట్రకాంగ్రెసును, ప్రభుత్వాన్ని చికాకుపరుస్తున్న ఆదిలాబాదు వ్యవహారాలు

### పరిషత్తులో తిరుగుబాటు–సిర్పూరులో గలాటా

### మంత్రి జె. వి. నర్సింగరావుగారి పాత్ర

ఆదిలాబాదు జిల్లా వ్యవహారాలు ప్రదేశ్ కాంగ్రెసు నాయకత్వానికేకాక రాష్ట్ర ప్రభుత్వానికికూడా ఇబ్బందిగా, బాధగా తయారైనాయని తెలుస్తున్నది. కేవలం ఈ విషయాన్ని చర్చించడానికే ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ప్రత్యేకంగా త్వరలో జరగవచ్చు.

ఆజిల్లా పరిషత్తు అధ్యక్ష స్థానానికి కాంగ్రెసు అభ్యర్థికి ప్రత్యర్థిగా జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడే స్వయంగా పోటీచేసి, ఇద్దరు కమ్యూనిస్టు సభ్యుల ఓట్లతో నెగ్గారు. ఈ నెగ్గిన రంగారావు పశ్చిమ, పబ్లిక్ వర్క్సు శాఖామాత్యుడు శ్రీ జె. వి. నర్సింగరావుకు సన్నిహితుడని చాలా కాలంగా అందరూ భావిస్తున్నారు.

ఎన్నికలకుముందు నర్సారెడ్డి గారికే అధ్యక్ష స్థానానికి వోట్లు వేయాలని ప్రదేశ్ కాంగ్రెసునుంచి జిల్లా పరిషత్తులోని కాంగ్రెసు సభ్యులందరికీ ఆదేశాలు, స్వయంగా పిడతల రంగారెడ్డి ద్వారా వెళ్లాయి. అంతకుముందు కాంగ్రెసు క్రమశిక్షణకు భంగం వాటిల్లకుండా చూడవలసిందని ముఖ్య మంత్రి, నర్సింగరావుగారికి స్పష్టంగా చెప్పారట. అయినా ఫలితం ఇలా కలిగింది. కాంగ్రెసు సభ్యులలోఉన్న ఈ విభేదాల కారణంగా గోలప్ప అయే సభ్యులలో కమ్యూనిస్టులు తమ శక్తిపెంచి మరో రెండు స్థానాలను కూడా ఆక్రమించుకోగలిగారు.

జె. వి. నర్సింగరావుగారి నమ్మిన బంటుగా వ్యవహరించే పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆశన్న, శాసన సభ్యుడు జి. వెంకటస్వామి, శాసనపరిషత్తు సభ్యుడు అరిఫ్ ఖాన్ గారలు కమ్యూనిస్టులతో చేతులు కలిపారని కూడా ఒక వర్గంవారు ఆరోపిస్తున్నారు.

ఇంతకుముందు జె. వి. గారి మరొక అనుచరుడు యతిరాజారావు (వరంగలుజిల్లా కాంగ్రెసుకు అప్పుడు అధ్యక్షుడుగా వున్నారు) జిల్లా కాంగ్రెసువారి కమ్యూనిస్టుల సహాయంతో జనగామ పంచాయతీ సమితి అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

ఆదిలాబాదుజిల్లాలో కాంగ్రెసు పరిస్థితి ఇలా వుండగా, జె. వి. నర్సింగరావుగారి అధ్వర్యంలో పనిచేస్తున్న ఐ. ఎన్. టి. యు. సి. నాయకుల ప్రేరణపై సిర్పూరు కాగితంమిల్లు, సర్సిల్కు ఫ్యాక్టరీ కార్మికులు విచ్చలవిడిగా గూండాగిరీకి పూనుకొని పని స్తంభింపజేశారు. ఈ ఫ్యాక్టరీలు ప్రస్తుతం బిర్లాల నిర్వహణలో వున్నప్పటికీ దాదాపు ఏడుకోట్ల రూపాయలు ప్రభుత్వానికి చెందినవి పెట్టుబడిలోవున్నాయి. కాబట్టి ఫ్యాక్టరీలకు వచ్చేనష్టం రాష్ట్రప్రభుత్వం, రాష్ట్రప్రజలు కూడా భరించవలసి వుంటుంది. కాంగ్రెసు పెద్దలు, ముఖ్యంగా తోటిమంత్రుల దౌర్భాగ్యం కల ఈ వ్యవహారాన్ని ఎలా పరిదిద్దాలో తెలియక అంతరంగిక వ్యవహారాలమంత్రి ఎం. నర్సింగరావుగారు సందిగ్ధావస్థలో వున్నారు. ఇది కేవలం లా అండ్ ఆర్డర్ సమస్య కాబట్టి నేను చేయవలసిందేమీ లేదని కార్మికమంత్రి సంజీవయ్యగారు చేతులు దులుపుకొని కూర్చున్నారు.

ఐ. ఎన్. టి. యు. సి. నాయకుల, కార్యకర్తల సహాయంతో జిల్లా కాంగ్రెసుసంస్థలో తన స్థానాన్ని పదిలపరచుకోవాలని పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి యత్నిస్తున్నారని

—6 వ పేజీలో

## గుంటూరు పరిషత్తు ఎన్నికలు

(మా విలేకరి)

వ్యక్తిగత విషయాలను అవతలపెట్టి కాంగ్రెస్ సంస్థపట్ల శ్రీయుతులు కల్లూరి చంద్రమౌళి, మంతెన వెంకట్రామరాజు గారలు భక్తిశ్రద్ధలు ప్రదర్శించబట్టి గుంటూరు పరిషత్తులో కాంగ్రెస్‌కు విజయం లభించింది.

స్వతంత్రపార్టీవారు కల్లూరు చంద్రమౌళి గారి మీద ఆశపెట్టుకున్నారు; ఆశాభంగం పొందారు.

సమితి ఎన్నికలు పూర్తి అయ్యేవరకు కాంగ్రెస్ అభ్యర్థులుగా ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి సోదరుడు శ్రీ వెంకట్ రెడ్డి, శ్రీ మంతెన వెంకటరాజుగారలు రంగంలో వుండినారు. మొదటినుండి పనిచేస్తున్నదికూడా వీరిద్దరే. కాంగ్రెస్ వ్యతిరేకుల అభ్యర్థి శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి.

శాసనసభ్యులు, కౌన్సిల్ సభ్యులు, పార్లమెంటు సభ్యులలో కాంగ్రెస్‌కు 2 ఓట్లు మాత్రమే హెచ్చు. బ్లాకు, నాన్ బ్లాకు ఓట్లలో కాంగ్రెస్‌కు 21, వ్యతిరేకులకు 12 వుండినవి.

మంత్రి బ్రహ్మానందరెడ్డిగారు 26 తేదీ వచ్చారు. ముందు తన సోదరుని అభ్యర్థిత్వ

—కాంప 7 వ పేజీలో

## భావతరంగాలు

**** మా రాజకీయ పరిశీలకుడు ****

ఆంధ్రప్రదేశ్‌లోని ఇరవై జిల్లా పరిషత్తులకు అధ్యక్షుల ఉపాధ్యక్షుల ఎన్నికలే గాకుండా, మంత్రులచేత ప్రారంభోత్సవాలు కూడా జరిగిపోయాయి. ఎట్లయితే పరిషత్తు అధ్యక్షుడు శాసనసభ్యుడుగానో, శాసన మండలిసభ్యుడుగానో వుండాలనుకున్నారో; అట్లనే ప్రతి పరిషత్తు ప్రారంభోత్సవం ఒక మంత్రిచేతనే జరిపించారు. నిష్క్రమించే ముఖ్యమంత్రి దక్షిణపు చివర (చిత్తూరు) పరిషత్తును ప్రారంభిస్తే, కాబోయే (?) ముఖ్య మంత్రి ఉత్తరపుకొన (శ్రీకాకుళం) పరిషత్తుకు పుట్టక్రమణోత్సవం జరిపారు. మధ్యజిల్లాలను తక్కిన మంత్రులు తలా ఒకటి రెండు పంచుకున్నారు.

*

ఇరవై పరిషత్తులలో, పందొమ్మిదింట్లో కాంగ్రెస్ అధికార అభ్యర్థు లెన్నికైనారు. ఒక్కదాంట్లో మాత్రం (ఆదిలాబాద్) అనధికార కాంగ్రెస్‌వాది ఎన్నికైనాడు. మొత్తానికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డిగారు చెప్పినట్లు తాము కట్టుకున్న ఇరవై కోటలనూ కాంగ్రెసే దక్కించుకోగలగడం విశేషం. మీరు నేను అనుకున్నా, కాదన్నా యీ కీర్తి ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, శేషం ఏదైనా వుంటే అది రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు తమఖాతాన జమకట్టుకుంటారు. న్యాయంగా యీ ఘనత వీరిదేగదా!

*

కాని, అక్కడక్కడ యీ కీర్తికి మచ్చ తెచ్చేటి సంఘటనలు జరిగాయి. కృష్ణలో,

—కాంప 7.వ పేజీలో


ఫోన్ : 280. (గ్రామ్సు : నిర్మల.

లక్ష్మి

| | | |
|---|---|---|
| స్పెషల్ పక్కాపొడి | 1 వీశ | రూ. 12–00 |
| ప్లాంటేషన్ కాఫీపొడి | 1 పౌ. | 3–25 |
| స్పెషల్ కాఫీపొడి | 1 పౌ. | 3–50 |
| హోటల్ స్పెషల్ | 1 పౌ. | 3–25 |

అన్నిరకముల కాఫీగింజలు - అధునాతనమైన ఫాన్సిసామానులు సరసమైన ధరలకు దొరకును.

నిర్మలా కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు

## **** నెల్లూరు జిల్లాలోని కొందరు సమితి అధ్యక్షులు: నాన్‌బ్లాక్ ప్రతినిధులు ****


శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి
వెంకటాచలం సమితి అధ్యక్షులు


శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డి
కోటపల్లిగూడూరు సమితి అధ్యక్షులు


శ్రీ యరబాక కృష్ణారెడ్డి
చేజర్ల సమితి అధ్యక్షులు


శ్రీ కె. వెంకటసుబ్బారెడ్డి
ఉదయగిరి సమితి అధ్యక్షులు


శ్రీ రావిపాటి మహానంద
దర్శి సమితి అధ్యక్షులు


శ్రీ జి. పట్టాభిరామస్వామిచౌదరి
కొండపి సమితి అధ్యక్షులు


శ్రీ ధనెంకుల నరసింహం
వరికుంటపాడు బ్లాక్ ప్రతినిధి


శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి
బుచ్చి బ్లాక్ ప్రతినిధి

### ●●●● రివిన్యూ, పోలిస్ శాఖలుతప్ప తక్కిన అన్నిశాఖలకు సంబంధించిన కార్యక్రమాలను జిల్లాస్థాయిలో నిర్వర్తించుటకు సర్వహక్కులు కలిగిన ●●●●

# ★ ప్రజాస్వపరిపాలనాసంస్థ జిల్లాపరిషత్తు ★

## గ్రామాభ్యుదయానికికృషిజేసి నెల్లూరుపరిషత్తు రాష్ట్రంలోఖ్యాతిపొందాలె

కొంతకాలముగా మనదేశములో కొందరు ప్రముఖవ్యక్తులు, సమాజాభివృద్ధి ప్రణాళిక క్రింద దేశములో అచ్చటచ్చట కొన్ని రహదార్లు, స్కూలు భవనములు, వైద్యశాలలు మొదలగునవి కట్టబడి, గ్రామాభివృద్ధి కొరకుద్దేశింపబడిన ఆ కార్యక్రమముయొక్క ముఖ్యోద్దేశము నెరవేరలేదనియు, ముఖ్యముగా అభివృద్ధి కార్యక్రమము ప్రజాకార్యక్రమము ప్రజాకార్యక్రమమువలెగాక కేవలము ప్రభుత్వ కార్యక్రమమువలె రూపొందుచున్నదనియు విమర్శించిరి. కావున అభివృద్ధి కార్యక్రమములో ప్రజలెక్కువగా పాల్గొనునట్లు చేయుటకుగాను, శ్రీ బలవంతరాయ్ మెహతా కమిటీవారి నివేదికలో సిఫార్సు చేయబడిన రీతిగా అధికార వికేంద్రీకరణ విధానమును భారత ప్రభుత్వమువారంగీకరించిరి. సదరు విధానము నమలుపరచుటకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తుల చట్టమును చేసిరి. ఆ చట్టములోని నిబంధనల మేరకు 1-11-59 తేదినాటికి పంచాయతీ సమితులు, 1-12-59 తేదితో జిల్లా పరిషత్తులు రాష్ట్రమంతట అమలులోకి వచ్చినవి.

30-11-1959 తేది నెల్లూరు జిల్లా పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్ష [illegible]లు, శ్రీమతి షత్తు సభ్యుల ప్రమాణ స్వీకారము [illegible]త్యుగ్రీవముగా జరిగి ఆదర్శప్రాయమై [illegible] (శ్రీ వం[illegible] జిల్లా బోర్డు రద్దయి జిల్లాపరిషత్తు [illegible]డినది.

జిల్లా పరిషత్తు, జిల్లా స్థాయిలోని స్వపరిపాలనా ప్రతినిధి సంస్థ. ప్రస్తుత మీ సంస్థ, జిల్లాలో పంచాయతీ సమితులు ఏర్పడని ప్రదేశములలో వాటి విధులనన్నింటిని నిర్వర్తించుటయేగాక, చట్టప్రకారము పంచాయతీ సమితుల నిర్వహణలో లేని వున్నత విద్య, పెద్ద రహదార్లు, ఒకటికంటె యెక్కువ పంచాయతీ సమితులకు సంబంధించిన పనులను నిర్వర్తించును. ఇదియునుగాక పంచాయతీ సమితుల సాంవత్సరిక బడ్జెట్లను పరిశీలించి, అవసరమునుబట్టి మార్పులు చేసి, ఆమోదించును. క్రమేపీ జిల్లాలోని అన్ని ప్రదేశములలో పంచాయతీ సమితులేర్పడిన పిమ్మట జిల్లాపరిషత్తు, పైన చెప్పిన వున్నత విద్య, పెద్ద రహదార్లు ఒకటికంటె ఎక్కువ పంచాయతీ సమితులకు సంబంధించి నిర్వహించుచూ పంచాయతీ సమితుల బడ్జెట్లు ఆమోదించు పర్యవేక్షణ సంస్థ (Supervisory body) గా మాత్రమే వుండును.

### *** శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి ***
(శాసన సభ్యుడు, మాజీ జిల్లాబోర్డు అధ్యక్షుడు)

జిల్లా పరిషత్తు, జిల్లాబోర్డువలె ప్రజలచే యెన్నుకొనబడిన సభ్యుల సంఘమే కాక, రాష్ట్ర శాసనసభ సభ్యులు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు, లోక్ సభ, రాజ్యసభ సభ్యులు, యిద్దరు ప్రత్యేక స్త్రీ ప్రతినిధులు, హరిజన ప్రతినిధులుగల జిల్లాస్థాయి ప్రజా స్వపరిపాలనా సంస్థ. రద్దయిన జిల్లాబోర్డువలె కేవలము విద్య, ఆరోగ్యము, రహదార్లకు సంబంధించిన పనులే కాక జిల్లా పరిషత్తు, పోలీసుశాఖ, రివిన్యూశాఖలు తప్ప ఇతర శాఖలన్నింటికి సంబంధించిన కార్యక్రమములను జిల్లాస్థాయిలో నిర్వర్తించుటకు సర్వహక్కులు గలిగిన ప్రజాస్వపరిపాలనా సంస్థ.

ఇట్టి సంస్థను పటిష్ఠముగా నొనర్చ ప్రభుత్వమువారి వుద్దేశప్రకారము అభివృద్ధి కార్యక్రమములలో ప్రభుత్వముగాక ప్రజలే ప్రధాన పాత్రధారులగునట్లు యీ ప్రజాసంస్థలలోని ప్రజాప్రతినిధులందరు సహకరించి మన జిల్లాలోని పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తు [illegible]ముగా గ్రామప్రజాభ్యుదయమునకు తోడ్పడునట్లు చేసి మన రాష్ట్రమునకు మన జిల్లాకు ఖ్యాతినార్జించగలరుగాక!

### ఆంధ్రలో పరిషత్ అధ్యక్షులు

ఆంధ్రలోని జిల్లాపరిషత్తులకు యీ క్రిందివారు అధ్యక్షులుగా ఎన్నికైనారు.

శ్రీకాకుళం: బెండి కూర్మన్న
విశాఖ: సాగి సూర్యనారాయణరాజు
తూ. గో. తోట రామస్వామి
ప. గో. అల్లూరి బాపినీడు
కృష్ణ: నై. శివరామప్రసాద్ (చల్లపల్లి రాజా)
గుంటూరు: [illegible] నాగేశ్వరరావు
నెల్లూరు: ఎన్. వెంకురామానాయుడు
అనంతపూరు: ఏ. చిదంబరరెడ్డి
చిత్తూరు: పి. బలరామరెడ్డి
కడప: పి. బసిరెడ్డి
కర్నూలు: కె. విజయభాస్కరరెడ్డి

